APTEL/2009/29308

స్నేహిత

# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

గురువారం 12-12- 2024

సంపుటి : 16 | సంచిక : 37 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 5 | వెల : రూ. 4 epaper.expresstelugudaily.com expresstelugudaily

## ఆన్‌లైన్‌లో భద్రాచలం రామాలయ ఉత్తరద్వార దర్శన టిక్కెట్లు

**భద్రాచలం, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** భద్రాచలం రామాలయంలో నిర్వహించే ఉత్తర ద్వార దర్శనం ఆన్‌లైన్ టిక్కెట్లు నేటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 31 నుంచి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 10న ఉదయం 5 నుంచి 6 గంటల వరకు ఉత్తర ద్వారదర్శం పూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనేందుకు 4 వేల మందికి అవకాశం కల్పిస్తారు. ఉత్తర ద్వార దర్శనం సెక్టార్ టికెట్లను భక్తులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఉత్తర ద్వార దర్శనం పూజల కోసం రూ.2 వేలు, రూ.1,000, రూ.500, రూ. 250 టికెట్లు విక్రయిస్తారు. 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో వీటిని అందుబాటులో ఉంచుతారు. ఈ టిక్కెట్లను భద్రాచలం రామాలయం వెబ్‌సైట్‌లో ఈ టిక్కెట్లను పొందవచ్చని ఈవోతెలిపారు. ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన వారికి వైకుంఠ ఏకాదశి రోజున జరిగే పూజలను సెక్టార్లో కూర్చుని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రత్యక్షంగా పూజల్లో పాల్గొనలేని భక్తుల సౌకర్యార్థం పరోక్ష సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు వివరించారు. పరోక్ష పూజల టిక్కెట్లను ఆన్లైన్లో పాటు, దేవాలయం వద్ద ఆఫ్‌లైన్‌లో కూడా తీసుకోవచ్చు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ టిక్కెట్లను కొనుగోలు చేసిన వారు ఒరిజినల్ టికెట్లను ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10న ఉదయం 5 గంటల వరకు భద్రాచలం రామాలయ కార్యాలయంలో ప్రింట్ రూపంలో పొందాల్సి ఉంటుంది.



### ఈవీఎంలపై ఇండియా కూటమి

# ఆరోపణలు

### సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం..

### శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ

**న్యూఢిల్లీ:** ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును మిగతా 2లో..



### 2026 జూన్ నాటికి భోగాపురం

# విమానాశ్రయం పూర్తి

- విమానాశ్రయాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి
- మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విమానాశ్రయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. 2026 జూన్ నాటిక భోగాపురం విమానాశ్రయం పూర్తవుతుందని పేర్కొ న్నారు. మిగతా 2లో..

### ఆశల పల్లకిలో

# కేటీఆర్

### అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు

### బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది

### తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం

### కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. మిగతా 2లో..



# ప్రతిపక్ష నేతలే లక్ష్యం

### మరో మార్గం లేకనే రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాసం

### ధన్‌ఖడ్ ప్రవర్తన.. ఆ పదవి గౌరవానికి విరుద్ధంగా ఉంది

- ప్రభుత్వ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు
- ఎలాంటి వ్యతిరేకత లేనప్పటికీ ఆయన తీరుతో విసిగిపోయాం
- 1952 నుంచి ఇప్పటివరకు ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా ఒక్కసారి కూడా తీర్మానం తీసుకురాలేదు
- ఆ పదవిలో కొనసాగిన వారు ఎన్నడూ రాజకీయాలు చేయలేదు
- నిష్పక్షపాతంగా వ్యవహరించారు: ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే
- దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నాలు: ఉప రాష్ట్రపతి

**ఢిల్లీ:** భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి ఆరోపించారు. ఛైర్మన్ ప్రవర్తన.. ఆ పదవి గౌరవానికి విరుద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్ష నేతలను ఆయన లక్ష్యంగా చేసుకుంటున్నారని, తరచూ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారని ఆరోపిం చారు. ఇండియా కూటమి నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన ఖర్గే.. రాజ్యసభ ఛైర్మన్ ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిలా మిగతా 2లో..

### కలెక్టర్లతో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం

- విధులపై సలహాలు, సూచనలు
- అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు
- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశాలు



2లో

### తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

2లో

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

### యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత

### మెయిన్స్ లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్?కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం మిగతా 2లో..

# గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. మిగతా 2లో..

# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస



- ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోంది
- చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు
- ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలు
- మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
- సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ..
- ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మిగతా 2లో..



స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
గురువారం । హైదరాబాద్
12.12.2024
epaper.expresstelugudaily.com

# కలెక్టర్లతో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం

**అమరావతి:** ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయని అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందని, మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని చంద్రబాబు అన్నారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

### స్మార్ట్ వర్క్ కావాలి

హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని.. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్ , డైరెక్షన్ కలెక్టర్‌లకు తెలియజేయడం ఈసమావేశం ముఖ్య ఉద్దేశమని అన్నారు. నాశనం జరిగాక దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హార్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానని.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని, ప్రజాస్వామ్యంలో కరెప్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

### వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు..

ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. గూగుల్ తో చేసుకున్న ఒప్పందం విశాఖలో ఎంతో అభివృద్ధికి కారణం అవుతుందన్నారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెపుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు. విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వార్కు కాకుండా స్మార్ట్ వర్కు చేయాలని కొరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖ పట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### ఒకటిన జీలాలు, పెన్షన్లు..

గతంలో ఒకటో తారీఖున జీతాలు రాలేదని... ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని.. నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని ప్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

### ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసి ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తోలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కు వ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పించన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట....

అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హెూల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయాల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళ్లు, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామన్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలిన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అమరావతిని 31 వేల కోట్ల రూపాయల మేర నిధులతో నిర్మాణం చేపట్టబోతున్నామని, 2027కు పోలవరం పూర్తి చేసేందుకు గడువు నిర్దేశించుకుని ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)
శంషాబాద్‌లోని నోవాటెల్‌లో బుధవారం జరిగిన ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి వెనుక ఏపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఉందన్నారు రామ్మోహన్ నాయుడు. దాదాపు రెండు దశాబ్దాల కిందట 5 వేల ఎకరాల భూసేకరణ అంటే మామూలు విషయం కాదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులపై ఫోకస్ చేస్తోందన్నారు. అయితే ఇందుకు చంద్రబాబు ప్లానింగే కారణం అన్నారు. ఇంకా చెప్పాలంటే దేశంలోని ఐటీ విప్లవం వెనక టీడీపీ అధినేత చంద్రబాబు కృషి ఉందన్నారు. ఐటీ ద్వారా దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు నమ్ముతారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'దేశంలో విమానాశ్రయాల నిర్వహణలో బెస్ట్ టెక్నాలజీ వాడుతున్నాం. తాజాగా ఏఐ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించాను. దేశ వ్యాప్తంగా 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీ వినియోగిస్తున్నాం. ఎయిర్‌పోర్టులు అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఎందరికో ఉపాధి సైతం కల్పిస్తున్నాయి. ఎయిర్‌పోర్టులో డేటా అనలటిక్స్ వినియోగించి మరింత మెరుగ్గా సేవలు అందిస్తాం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థలో మార్పులు, టెక్నాలజీ వినియోగం కారణంగా ప్రపంచ దేశాలు భారత్ వెట్కపు చూస్తున్నాయి. తెలంగాణలో వరంగల్ విమానాశ్రయంతో పాటు, ఏపీలోని భోగాపురం ఎయిర్‌పోర్టులను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. 2026 జూన్ కల్లా భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తాం. విమానాశ్రయంలో ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి' అని అన్నారు. విమానాశ్రయాల సౌత్ అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎస్‌జీకే కిషోర్ ఈ ఫీచర్ గురించి మాట్లాడుతూ.. మా కొత్త AI-ఎనేబుల్డ్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్, ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ పనులను ఆధునీకరించడంలో, ప్రయాణీకులకు మెరుగైన సేవల్ని అందిస్తుంది. రియల్ టైమ్ డేటా విశ్లేషణ, ప్యాసింజర్స్ వెయిటింగ్ టైమ్ తగ్గించనున్నాం. మెరుగైన భద్రతా సేవలు లభిస్తాయి. భారత్‌లో 73 శాతం ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లు, వెబ్ 3.0 అప్లికేషన్‌ల ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నారని నివేదిక వచ్చిందని తెలిపారు.

# ప్రతిపక్ష నేతలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
వ్యవహరిస్తు న్నారని అన్నారు. అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నేతలకు ఛైర్మన్ ఉపన్యాసాలు ఇస్తున్నారని, వారిని మాట్లాడనీయకుండా నిలువరిస్తున్నారని కాంగ్రెస్ అధినేత పేర్కొన్నారు. రాజ్యసభలో అంతరాయాలకు ప్రధాన కారణం ఛైర్మనేనని, ఆయన ప్రభుత్వ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఛైర్మన్‌పై ఎలాంటి వ్యతిరేకత లేనప్పటికీ ఆయన తీరుతో విసిగిపోయామని అన్నారు. అందుకే ఆయన్ను తొలగించేందుకు నోటీసులతో ముందుకెళ్లడం మినహా వేరే మార్గం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

### చరిత్రలో తొలిసారి..

1952 నుంచి ఇప్పటివరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 కింద ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా ఒక్కసారి కూడా తీర్మానం తీసుకురాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఎందుకంటే.. ఆ పదవిలో కొనసాగిన వారు ఎన్నడూ రాజకీయాలు చేయలేదని, నిష్పక్షపాతంగా వ్యవహరించారని అన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ.. ప్రజాస్వామ్యంపై తీవ్ర స్థాయిలో దాడి చేస్తోందని డీఎంకే నేత తిరుచ్చి శివ ఆరోపించారు. విపక్ష నేతల వ్యాఖ్యలను సమర్థించిన తృణమూల్ కాంగ్రెస్ నేత నదీముల్ హక్.. సభలో తాము మాట్లాడేందుకు అనుమతించడం లేదన్నారు. ఇదిలాఉంటే, స్వతంత్ర భారత దేశ చరిత్రలో తొలిసారిగా విపక్షాలు రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందించాయి. ఎగువ సభ నిర్వహణలో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వివక్ష చూపుతున్నారని ఇండియా కూటమి పార్టీలు ఆరోపించాయి. సంఖ్యాబలం లేనందున అవిశ్వాస తీర్మానం సభామోదం పొందదని తమకు తెలుసునని, అయినప్పటికీ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇది బలమైన సందేశం ఇస్తుందని విపక్షాలు అభిప్రాయపడ్డారు. మరోవైపు ధన్‌ఖడ్‌కు వ్యతిరేకంగా విపక్షాలు నోటీసివ్వడం అత్యంత విచారకరం, దురదృష్టకరమని పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం.. దన్‌ఖడ్ సమర్థుడని కొనియాడింది.

### దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నాలు: ఉప రాష్ట్రపతి

భారత్ ప్రగతిని జీర్ణించుకోలేని కొన్ని శక్తులు దేశ విదేశాల్లోనూ ఉన్నాయని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆరోపించారు. దేశ సమగ్రతను దెబ్బతీయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు, వ్యవస్థలను అవమానించేందుకు ప్రణాళికాబద్ధమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాజస్థాన్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన.. దేశ వ్యతిరేక కార్యకలాపాలను కలిసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలాఉంటే, చరిత్రలో తొలిసారిగా రాజ్యసభ ఛైర్మన్‌పై విపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందించిన విషయం తెలిసిందే. ఎగువ సభ నిర్వహణలో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వివక్ష చూపుతున్నారని ఇండియా కూటమి పార్టీలు ఆరోపించాయి. ప్రతిపక్ష నేతలను ఆయన లక్ష్యంగా చేసుకుంటున్నారని, తరచూ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారని పేర్కొన్నాయి. రాజ్యసభలో అంతరాయాలకు ప్రధాన కారణం ఛైర్మనేనని, ఆయన ప్రభుత్వ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశాయి.

# తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు.

# గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)
అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%ా%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది. ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)
ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

(మొదటి పేజీ తరువాయి)
అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

(మొదటి పేజీ తరువాయి)
మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది. ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పింఛన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పింఛన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు. హైడ్రా పేరిట హంగామా సృష్టించి నిరుపేదలకు నిలువ లేకుండా చేసిన పాపం మీ కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. మూసీ బ్యూటిఫికేషన్ పేరిట మీ లక్షన్నర కోట్ల లూటిఫికేషన్ ప్లాన్ కూడా బట్టబయలైంది. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీల నిర్మాణం పూర్తయినా కూడా, ఈ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు టార్గెట్ పెట్టడం మూసీలో మీ మూటల వేటకేనని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. కనికరం లేని ముఖ్యమంత్రి ఆదేశాలతో.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతలకు కేరాఫ్ గా మారితే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. కన్నీళ్లొచ్చినా బాధితులు తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకుని హైడ్రా, మూసీ బాధితుల వరకూ అందరినీ కడుపులో పెట్టుకుని కాపాడే రక్షణ కవచం.. తెలంగాణ భవన్ అనే విషయాన్ని మీరు కూడా గుర్తుపెట్టుకుంటే మంచిది. ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చిచంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలుచేయడం దిగ్భ్రాంతికరం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది. ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం బలంవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం.

# ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

■ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రభుత్వ సలహాదారు వేమ నరేందర్ రెడ్డిలతో కలిసి ప్రజాపాలనలో వచ్చిన ఇండ్ల దరఖాస్తుల యాప్ అప్లోడ్ ప్రక్రియ, వసతి గృహాల్లోని వసతులు, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ,వసతి గృహాల్లో డైట్ చార్జీల పెంపు అమలుపై జిల్లా కలెక్టర్లు,హౌసింగ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజపాలనలో ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన వారికి అదేవిధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్హులైన వారి వివరాలను అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు.గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సంబందిత అధికారులకు సూచించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు ప్రభుత్వం డైట్ చార్జీల పెంచినందున డిసెంబర్ 14న అన్ని కేంద్రాల్లో కొత్త మెనుతో భోజనాన్ని ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పరిగి తహసిల్దార్ కార్యాలయం నుండి గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.








# పాఠశాలల్లో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్.. ఉపాధ్యాయులకు హెచ్చరిక



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బుధవారం వికారాబాద్ మండలం గొట్టిముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశాల,గొదుమగూడ ప్రాథమికోన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ సుధీర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగదిని,డైనింగ్ హాల్ ను పరిశీలించి విద్యార్థులతో కలసి అదనపు కలెక్టర్ భోజనం చేశారు.వంట చేసేటప్పుడు , విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో ఎవచేతులను శుభ్రంగా కడుక్కోవాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.వంట గదిని ఎప్పుడు పరిశుభ్రంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.అకస్మిక తనిఖీలో ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

# మనం తినే ఆహారం తయారయ్యే విధానంపై విద్యార్థులకు అవగాహన



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండలంలోని కిడ్స్ పార్క్ స్కూల్ విద్యార్థులను క్షేత్ర స్థాయిలో పొలం గట్టుపై తీసుకువెళ్లి రైతులు పొలం ఏ విధంగా వేస్తారు. వరి నారు పోసిన నాటినుండి రైతు పొలం కోసి వడ్లు వచ్చేంతవరకు ఏ విధంగా చేస్తారో విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. విద్యార్థులు వరి నాట్లు ఏ విధంగా వేస్తారు అని వరి నాట్లు వేసే వాళ్ళని అడిగి తెలుసుకుని అన్నదాత కష్టపడి పండించిన పంట చేతికి రావడానికి పట్టే సమయాన్ని చేసే పద్ధతిని తెలుసుకున్నారు. స్వయంగా విద్యార్థులు నారుమడిలోకి దిగి నాట్లు వేశారు.విద్యార్థులు ఎప్పుడు సీసీ రోడ్లు బీటీ రోడ్లపై తిరిగి వారు. బుధవారం బురదలో దిగి స్వయంగా నాట్లు వేసి ఆనందంలో మునిగిపోయారు అని క్షేత్ర పర్యటన ఇన్చార్జి గంగామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల క్షేత్ర పర్యటన ఇంచార్జ్ గంగామణి మాట్లాడుతూ.. అన్నదాత దేశానికి వెన్నుపూస అని రైతులు తన పంటను వేసి చేతికి వచ్చేదాకా ఎన్ని కష్టాలు పడుతారో, విద్యాలయానికి పొలం పక్కనే కాబట్టి విద్యార్థులకు వివరించి తెలపడానికి క్షేత్రస్థాయిలో తీసుకురావడం జరిగిందని గంగామణి అన్నారు. చిన్నప్పటినుండి పిల్లలకు అన్ని విషయాల పైన పూర్తి అవగాహన కల్పిస్తే దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు పెరిగిన తర్వాత సులువుగా చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.మనం తినే ఆహారం బియ్యం,ఈ బియ్యం ఏ విధంగా తయారవుతాయో నారు పోసిన నుండి నీరు పెట్టి పండించి బియ్యం వచ్చేంతవరకు క్లుప్తంగా విద్యార్థులకు వివరించి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, హెడ్ మాస్టర్ సయ్యద్ ఆసిఫ్, పాఠశాల సిబ్బంది నిషా సుల్తానా, శరణ్య,అనిల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ యూనివర్సిటీలో ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ పోటీలు

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** డిచ్ పల్లి తెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ మెన్, మరియు ఉమెన్ చాంపియన్షిప్ 2024 పోటీలు బుధవారం ఉదయం 10 గంటలకు యూనివర్శిటీ ప్లే గ్రౌండ్ లో ప్రారంభించామని వర్సిటీ డైరెక్టర్ స్పోర్ట్స్ డా.జి.బాలకిషన్,, తెలిపారు.ఈ టోర్నమెంట్ లో ఉమ్మడి జిల్లా నుండి 12 కళాశాల ల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్ లో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నిబంధనల ప్రకారం సెలెక్షన్స్ చేస్తామని, ఎంపిక కాబడిన క్రీడాకారులు ఒడిశా లోని కిస్ యూనివర్సిటిలో ఈ నెల 26-30 తేదీలలలో పాల్గొంటారని తెలిపారు.ఈ టోర్నమెంట్ నిర్వహించడానికి పర్మిషన్ ఇచ్చిన గౌ.వైస్ ఛాన్సలర్ ప్రొ.టి.యాదగిరి గారికి మరియు రిజిస్ట్రార్ ప్రో ఎం.యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సెలక్షన్స్ లో టోర్నమెంట్ఆర్గనైసింగ్ సెక్రటరీ డాక్టర్ బిఆర్ నేత మరియు ఫిజికల్ డైరెక్టర్స్ డా.బాలమణి , రమ,రూప,అంజలి,అనిల్ కుమార్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇటీవల హైదరాబాద్ నగరంలోని త్యాగరాయ జ్ఞాన సభ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మర్పల్లి మండల పరిధిలోని పిలిగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఎండి.మోసిన్ రాష్ట్రస్థాయిలో జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం అందరికీ తెలిసిందే.ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో ఎండి.మోసిన్,ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.మున్ముందు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా గణిత ఫోరం బృందానికి ఎండి.మోసిన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వీరపూర్ గ్రామంలో మనస్తపంతో యువకుడు ఆత్మహత్య






**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల పరిధిలో యువకుడు మనస్తపంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన చౌడాపూర్ మండల పరిధిలోని వీరపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వీరపూర్ గ్రామానికి చెందిన గాలి కృష్ణయ్య, కుమారుడు గాలి యాదయ్య, వయస్సు 23 సంవత్సరాలు బుధవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. గ్రామస్తుల సహాయంతో కుటుంబ సభ్యులు యాదయ్యను మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశామని ఉమ్మడి కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

# మీడియా ప్రతినిధులకు క్షమాపణ చెప్పకపోతే తాటాతీస్తాం

■ మీడియా పైన దాడి హేయమైన చర్య
■ తక్షణమే మోహన్ బాబుని అరెస్టు చేయాలి
■ తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఘనపురం శ్రీనివాస్ డిమాండ్



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో మోహన్ బాబు మంచు మనోజ్ గత కొన్ని రోజులుగా పరస్పర వ్యాఖ్యలు చేసుకోవడం జరుగుతుందని ,ఈ నేపథ్యంలో కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు అతని అనుచరులు దాడి చేయడం మంచి సంస్కృతి కాదని తీన్మార్ మల్లన్న వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.దేశంలో మీడియా అత్యున్నత స్థానాన్ని కలిగి ఉందని అలాంటి మీడియా పైన దాడి చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు తెలిపారు. తండ్రి కొడుకుల పంచాయతీలు ఏమున్నా కానీ బయటికి రాకుండా ఉండాలని బయటికి తెలిస్తే దాన్ని మీడియా కవరేజీ తప్పదని, కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధుల పైన చిందులేసి దాడి చేయడం సభబు కాదని హెచ్చరించారు. మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా, తక్షణమే మీడియా ప్రతినిధులకు, తెలంగాణ మీడియా సమాజానికి మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కూడా ప్రజాప్రతినిధలపై అనేక ఆరోపణ చేసిన సంగతి తెలిసిందే మోహన్ బాబు సినిమాలో దాడి చేయడం దుర్భాషలాడడం ప్రేక్షకులకు వినోదాన్ని అందించవచ్చు కానీ నిజజీవితంలో ఇలాంటివి చేస్తే మైండ్ దొబ్బి ఉండొచ్చని ప్రజలు అనుకుంటారని మరియు సిగ్గుమాలిన చర్యగా ప్రజలు పేర్కొంటారు.కాబట్టి మళ్లీ ఇలాంటి చర్యలు పునరా వతమైతే , దుర్భశలాడడం దాడి చేయడం చేస్తే చూస్తూ ఊరుకోమని తీవ్ర స్థాయిలో సమాధానం ఉంటుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించరు.

# సినీ నటుడు మోహన్ బాబు.. జర్నలిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

■ టీయూడబ్ల్యూజే-ఐజేయు జిల్లా అధ్యక్షుడు సంజీవ్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ లపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని నిజామబాద్ జిల్లా టియుడబ్ల్యూ-ఐజేయు జిల్లా అధ్యక్షుడు సంజీవ్ అన్నారు. జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఈసీ మెంబర్ మిట్టపల్లి వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. జర్నలిస్టు లపై ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛను అణచి వేతకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నంగా పరిగణించబడతాయన్నారు.జర్నలిస్టులు ప్రజా సమస్యలను సమాజానికి అవగాహన కల్పించడంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ ,ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువ లకు అవమానం అని అన్నారు. మీడియా స్వేచ్ఛను నిర్భయంగా ప్రోత్సహి ంచేందుకు, జర్నలిస్ట్ ల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.సినీ పరిశ్రమ, ఇతర ప్రముఖుల నుండి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విలేకరులపై దాడిని ఖండిస్తూ.. గురువారం ప్రతి పోలీస్ స్టేషన్ లో మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని విలేకరులకు విజ్ఞప్తి చేశారు.

# వసతిగృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





■ బొంరాస్ పేట్ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లాలోని వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగదిని,విద్యార్థులకు అందించే బియ్యాన్ని పరిశీలించారు. వంట కోసం, తాగునీటి కోసం నాణ్యతను పరిశీలించేందుకు 12 వేల హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో త్రాగునీటిలో ఏదైనా బ్యాక్టీరియా ఉన్నట్టు తెలుసుకోవడానికి ఇట్టి వైల్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.వంట చేసేటప్పుడు, విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సిబ్బందికి సూచించారు.వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం బాగు లేనట్లయితే తిరిగి పంపించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల గదులను పరిశీలించి విద్యార్థినిలతో భోజనం సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయాలను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో వెంకన్న గౌడ్,ప్రిన్సిపాల్ విక్రమ్ సింగ్ రాథోడ్ లు ఉన్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మోమిన్ పేట్ మండల పరిధిలో అమ్రాది కుర్దు గ్రామంలో నీ గీతా మందిరంలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గీతా జయంతి నీ పురస్కరించుకొని గ్రామంలోని అందరూ సామూహిక గీతా పారాయణం సంపూర్ణంగా చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు భగవద్గీత పారాయణం చేసి తమ రాతను మార్చుకోవాలి అన్నారు. భగవద్గీత పారాయణం చేయడం వల్ల నాలుగు వేదముల సారము కలిగినటువంటి భగవద్గీతను పంచమ వేదము అయినటువంటి భగవద్గీతను ప్రతి ఇంట ఉంచుకొని నిత్య పారాయణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. ఇన్ని సమస్యలకు మూల కారణం భగవద్గీతలో సమాధానం దొరుకుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, నాగన్న,శేఖర్,పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ప్రాణాలకు కొండంత అండ

■ ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల ప్రాణాల నిలబెట్టేందుకు కొండంత అండ అని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారుబుధవారం (సీఎంఆర్ఎఫ్)నుంచి నందికొట్కూరు నియోజకవర్గం లోని మిడుతూరు మండలం కాజీపేట గ్రామంలో కైపా సీతారామిరెడ్డికి రూ.6,01977/- రూపాయల మరియు తలముడిపి గ్రామంలో గుండం ఉషారాణి 80,000 రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వెన్నెముక లాంటిది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి,కాతా రమేష్ రెడ్డి, వంగాల శివరామి-ఒడ్డి,వంగాల రవి కాంత్ రెడ్డి, రమణారెడ్డి,పురుషోత్తముడి, గుండం నాగేశ్వర్ రెడ్డి, వంగాల బాల నాగిరెడ్డి,సుధాకర్ రెడ్డి, గుండం సర్వోత్తమ్ రెడ్డి,ఇద్రసు, రవీంద్రబాబు,షబ్బు నరసింహ గౌడ్,నాగేంద్ర,పలుచని మహేష్ రెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మాజీ జడ్పీ చైర్పర్సన్ ను కలిసిన జిల్లా అధ్యక్షుడు



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇటీవల యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నరేష్ గౌడ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ సునీతా పాటిల్,ను కలిశారు. బుధవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సునీత పాటిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆర్థిక సహాయం అందించిన పాఠశాల యాజమాన్యం

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండలం ముషీర్ నగర్ లో గత వారం క్రితం చిన్నారి రుచిక మరణించిన సంగతి తెలుసుకున్న, సత్యశోధకు పాఠశాల యాజమాన్యం మరణించిన రుచిక తల్లి పరిస్థితి వారి కుటుంబ పరిస్థితిని చూసి.చేదోడువాదోడుగా వారి తల్లికి సహాయం చేయాలని ఉద్దేశంతో పాఠశాల యజమాన్యం తమవంతుగా ముషీర్ నగర్ గ్రామస్తులు దేగవత్ మోహన్, గురుజల నరేందర్,బట్టు బలి రామ్,చేతుల మీదుగా రూ. 10 వేల రూపాయలను తల్లికి అందించామని ధోని మోహన్ తెలిపారు.

## అరుణోదయ 50 వసంతాల సభలను జయప్రదం చేయండి

■ అరుణోదయ జాతీయ అధ్యక్షులు విమలక్క



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సమ సమాజ స్థాపన కోసం గత యాభై సంవత్సరాల నుండి అరుణోదయ ఎనలేని పోరాటం చేస్తుందని, ప్రాచ్చాతికరణను, కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ అనుదినం ఆటపాటల ద్వారా జనాన్ని మేల్కొల్పుతోందని అరుణోదయ సంస్కృతి సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క అన్నారు.ఈనెల 14, 15 తేదీలలో హైదరాబాదులో జరిగే అరుణోదయ 50 వసంతాల సభలను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ పాత్ర ఎంతో గొప్పదని తెలంగాణ పల్లె పల్లెలో తిరిగి ప్రతి గడప గడపను తాకి ప్రజా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపిన ఘనత అరుణోదయ దని కొనియాడారు.ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట స్వచ్ఛ ఆటో టిప్పర్ జేఏసీ చైర్మన్ ఎత్తారి గోపి ఆఫీసులో కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆటో టిప్పర్ వైస్ చైర్మన్ దొపాటి మల్లేష్,రైతు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు,సాయిరాజ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగ అయ్యప్ప మహా పడిపూజ



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూకుత్బుల్లాపూర్ నియోజక వర్గం 122 డివిజన్ ఆల్విన్ కాలనీలో జరిగినటువంటి అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజా కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డిపున్నారెడ్డి పాల్గొన్నారు అయ్యప్ప మండల మహాపడి పూజామహొత్సవం వైభవంగా నిర్వహించారు.అయ్యప్ప భక్త సేవాసమాజం ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ ఆలయ ప్రధాన అర్చకుడు. మన్యు శ్రీ సత్యనారాయణ,గురుస్వామి, మరియు, బాలకృష్ణ స్వామి మరియు ఆర్య ప్రణవ్ కత్తి స్వామి , సుధాకర్ రెడ్డి స్వామి,శ్యాం స్వామి, నాగరాజు గురుస్వామి బాలాజీ స్వామి,సాయి తేజ స్వామి,కీర్తన,కాంగ్రెస్ కార్యకర్తలు పవన్, మార్లింగా ,అయ్యప్ప స్వామి.పూజ మహొత్సవంలో పాల్గొన్నారు భక్తులు స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ స్వామివారిని ఘనంగా పూజలు అర్పించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

■ ఎమెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభిపూర్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానపత్రికలను పలువురు అందజేశారు.

# ప్రపంచ బ్యాంకు విధానాలు అనుసరించడం వల్లే భారతదేశం ఇంకా వెనుకబడి ఉంటుంది

■ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరుగుతున్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐటీయూసీ రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్ ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు.బుధవారం నాడు ప్రపంచీకరణ దాని దుష్ఫలితాలుపై సింగు నర్సింగరావు, కమ్యూనిస్టు ప్రణాళిక పై పానుగంటి పర్వతాలు బోధించడం జరిగింది రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచంలో ఒక వైపు పెట్టుబడిదారి వ్యవస్థ మరో వైపు సోషలిస్టు వ్యవస్థ ఉన్న సందర్భంలో అప్పుడే స్వాతంత్రం పొందిన భారతదేశం లాంటి దేశాలు మూడవ ప్రపంచ దేశాలుగా ఉండి వారికి సోషలిస్టు దేశాలు అండగా నిలిచి అనేక ప్రభుత్వ రంగా వ్యవస్థలను ప్రజల అవసరార్థం నెలకొల్పడానికి సహాయం అందించడం జరిగిందన్నరు.ఇలా అనేక దేశాలు రష్యా సహకారంతో నడుస్తున్న సందర్భంలో అమెరికా నాయకత్వంలోని ప్రపంచ బ్యాంకు ఏదైనా దేశానికి ఆర్థిక అవసరం కావాలంటే కొన్ని షరతులతో సహాయం చెయ్యడం జరిగిందని, రష్యా తన ప్రభావం కోల్పోయి, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రపంచ బ్యాంకు పైన ఆధారపడటం వల్లే నేడు ప్రభుత్వ రంగా వ్యవస్థలు ప్రైవేటెపరం అయ్యి పెట్టుబడిదారులు లాభం పొందటం,ప్రజలు గత పోరాటాల వల్ల కలిగి ఉన్న కనీస వేతనం,8 గంటల పనిదినాలు,ఉద్యోగ భద్రత,మద్దతు ధర లాంటి అనేక హక్కులను కోల్పోవడం జరిగిందన్నారు .పెట్టుబడిదారులకెమొ లాభాలు-పని చేసే కార్మికులేమో కష్టాలు పడటానికి గల కారణం ప్రపంచికరణ, ప్రైవేతికరణ వల్లేనని నేడు అధికారంలో ఉన్న బీజేపీ,గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, అధికారంలో ఉన్న బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ..వారికి అనేక సౌకర్యాలు కల్పిస్తాయని,పేద ప్రజలకు మాత్రం ఎలాంటి సదుపాయం కల్పించవని అది నేడు మన కండ్ల ముందు కనిపిస్తుందని కావున వీటికి సమాధానం కేవలం కమ్యూనిస్టు వ్యవస్థనేని,పెట్టుబడిదారి వ్యవస్థ అంతం అయ్యి సోషలిస్టు వ్యవస్థ వచ్చి చివరగా కమ్యూనిస్టు వ్యవస్థ రాక తప్పదని కార్లమర్క్స్ యెంగెల్స్ 1857లొనె కమ్యూనిస్టు ప్రణాళిక ద్వారా శాస్త్రీయంగా వివరించారని దాని కోసం కార్మికులు సిద్ధం కావాలని కోరారు నేడు పెట్టుబడిదారులు,మత, రౌడీలు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవడం వల్ల వాళ్ళు ప్రజల కోసం,కార్మికుల కోసం ఏమిచేయ్యరని,కార్మికుల బాధలు ,కష్టాలు కార్మికులకే తెలుస్తుందని కావున కార్మికరాజ్యం ఏర్పాటు కోసం ఏఐటీయూసీ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని ఆ రాజ్యం కోసం కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ ముఖ్యతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి ప్రిన్సిపల్ గా వ్యవహరించగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఏసురత్నం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామస్వామి,మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,అధ్యక్షుడు హరినాథ్,ఏఐటీయూసీ నాయకులు పరమేష్, కృష్ణమూర్తి,శ్రీనివాస్,కృష్ణ, వెంకట రమణ,బాలాజీ, కమలమ్మ,నిర్మల, దావీద, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు భాస్కర్,సహాయ్ కార్యదర్శి దుర్గయ్య, సామెల్,నర్సింహరెడ్డి, యాదగిరి,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నందివాగులో రసాయన పదార్థాలు కలిపిన గుర్తు తెలియని వ్యక్తులు





■ తీవ్ర కాలుష్యంతో రైతన్నలకు అపార నష్టం

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మోమిన్ పేట మండల పరిధిలోని నంది వాగు ప్రాజెక్టు కింద ప్రవహిస్తున్న వాగులో గత నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు రసాయన వ్యర్థ పదార్థాలు ట్యాంకర్లు తీసుకువచ్చి వాగు నీటిలో కలపడం వల్ల వాగు నీరు కలుషితమై కలుషితమైన నీటిని కాలువల ద్వారా ప్రవహిస్తున్న నీటిని రైతులు తమ పంట పొలాలకు వాడుకోవడం వల్ల పంట పొలాలు పూర్తిగా నాశనం అయిపోయాయి అలాగే మూగజీవాలైన చేపలు పాములు మరణించడం జరిగింది. నంది వాగు ప్రాజెక్టు కాలువ నీటిని మేఘనపల్లి గ్రామానికి చెందిన చాకలి వెంకటేశం తమ పంటపొలాలకు పొలముకు వాడుకోవడం వల్ల పొలమంతా మొత్తము ఎర్రగా మారిపోయి దుర్గంధం వెదజల్లుతుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.తమ జీవనాధారమైన వరి పంటను సాగు చేసుకునేందుకు వీలుగా చదును చేసిన భూమికి ఈ కలుషితమైన నీటిని వాడుకోవడం వల్ల రెండు ఎకరాలలో వరి పంటను వేసుకోలేక నష్టపోవడము జరిగిందన్నారు.దీనివల్ల సుమారు రెండు సంవత్సరాల వరకు పంట కూడా పండగ పోవచ్చు అని ఆయన తమ బాధను వ్యక్తం చేస్తున్నారు రసాయన వ్యర్థ పదార్థాలను వదిలినటువంటి గుర్తుతెలియని వ్యక్తులను పోలీసు అధికారులు గుర్తించి అట్టివారికి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని మేకవనం పల్లి గ్రామ ప్రజలతో పాటు రాళ్లగుడపల్లి బూరుగుపల్లి తదితర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా చామ అను కిరణ్ రెడ్డి

**పెద్ద అంబర్పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న చామ అను కిరణ్ రెడ్డి,రంగారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయ్యారు.గతంలో నియోజకవర్గ ఎలెక్టెడ్ వైస్ ప్రెసిడెంట్ గా ఉండి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకమై పలు పలు విధాలుగా సేవలు అందించిన చామ కిరణ్ రెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులందరూ కలిసి కార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చామ అను కిరణ్ రెడ్డి మాట్లాడుతూ..నా సేవకు తగిన ఫలితం అందిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నా బాధ్యత మరింత పెరిగిందని ముమ్మందు ఇంకా కార్యక్రమాలు ముమ్మరం చేస్తూ పార్టీ ఎదుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చెప్పారు.





## కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి

■ ధర్నా చేపట్టిన గ్రామ ప్రజలు

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని పోతంగల్ గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు.బుధవారం పోతంగల్ మండల కేంద్రంలో గ్రామ ప్రజలు ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.తదనంతరం స్థానిక ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..గతంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారంద రికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని.అలాగే రేషన్ కార్డులో మార్పు చేర్పులకు అవకాశం కల్పించాలని.కొత్త కార్డుల కొరకు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ ,కిరణ్ సెట్,సూదం అశోక్,హనుమాన్లు, శంకర్, సయ్యద్,తుకారం, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకుడు దొర అరుణ్ ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కుత్బుల్లాపూర్ మండలంలోని 25/1 సర్వే నంబర్లో ఉన్న 4.1 ఎకరాల ప్రభుత్వ భూమి మీద అక్రమంగా నర్సరీ పేరుతో ఆక్రమణలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి నకిలీ పత్రాలను తయారు చేసి హైకోర్టులో సమర్పించినట్లు తెలిసింది.ఈ అంశంపై దొర అరుణ్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ)కి ఫిర్యాదు చేశారు ఆయా ఆక్రమణలను వెంటనే తొలగించి, ప్రభుత్వ భూమిని పునరుద్ధరించి, ప్రజల ఉపయోగానికి అందుబాటులో ఉంచాలని కోరారు. ఇది ప్రభుత్వ ఆస్తి కావున, తక్షణ చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకుడు గట్టిగా డిమాండ్ చేశారు.

## దేగుల్ వాడి ఎంపీయుపిఎస్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ రహిమొద్దిన్

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దేగుల్ వాడి ఎంపీయుపిఎస్ పాఠశాలను ఎంఈఓ రహిమోద్దిన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉదయం ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు.అదేవిధంగా మెనూ ప్రకారం రుచికరమైన మధ్యాహ్న భోజనం వడ్డించాలని పేర్కొన్నారు.పాఠశాల పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలి కోరారు. ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండండి

■ ఏఎస్ఐ పుండరికం



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో దిగే సమయంలో సెల్ ఫోన్, బంగారు ఆభరణాల దొంగతనాల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని మోమిన్ పేట పోలీసు సిబ్బంది సూచనలు చేశారు.వికారాబాద్ జిల్లా మోమిన్ పేట ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం నాడు మోమిన్ పేట పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ..ముఖ్యంగా మహిళలు ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో దిగే సమయంలో సెల్ ఫోన్,బంగారు ఆభరణాల దొంగతనాల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని,మరియు మహిళలు ఆటోలో ఒంటరిగా ప్రయాణించవద్దు. మరియు తెలువని వారి ఆటోలో ఎక్కకూడదు అన్నారు.ఆడవారు పొలాలకు వెళ్లే సమయంలో కూలికి వెళ్లే సమయంలో బంగారు నగలు ధరించవద్దన్నారు.మహిళలు ఒంటరిగా విలువైన వస్తువులు వేసుకొని వాకింగ్ అని వెళ్లరాదు. మరియు వివాహాలకు విందులకు వెళ్లే సమయంలో తమ తమ ఇండ్లలో తెలిసిన వారిని పడుకోబెట్టి వెళ్ళాలి,అంతే కానీ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లకూడదు. ఇళ్లకు తాళాలు వేసిన ఇళ్లలోనే దొంగతనాలు జరుగుతాయి.నేటి ప్రస్తుతం సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, మరియు సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఆడవాళ్ళ ఫోటోలతో మరియు పోలీసు అధికారుల ఫోటోలతో వీడియో కాల్స్ వచ్చినచో వాటిని మాట్లాడవద్దు అని సూచించినారు. మరియు అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని సూచించారు, బస్సులో ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని,ఆన్ లైను లోన్ ఇస్తామని,మీకు బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, స్మార్ట్ ఫోన్ల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని సూచించినారు. మరియు మహిళలు గాని పురుషులు గాని ఆత్మహత్యలు చేసుకోకూడదు అని సూచించినారు.ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు శిక్షణ మహిళా ఎస్ఐ మణిమాల,హెడ్ కానిస్టేబుల్ దత్తాత్రి,కానిస్టేబుల్ శ్రీశైలంలు పాల్గొన్నారు.

స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
గురువారం । హైదరాబాద్
12.12.2024
epaper.expresstelugudaily.com

# పేద గిరిజనులు వేసుకున్న గుడిసెలను తొలగించవద్దు

- వారికి తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల స్కీం క్రింద ఇండ్లు మంజూరు చేయాలి
- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్





**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** టోలిచౌకి హకీంపేట దగ్గర గత 60 సంవత్సరాల నుంచి నివసిస్తూ తమ పొట్ట పోసుకుంటున్నటువంటి లంబాడి గిరిజనుల గుడిసెలను తొలగించరాదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరంతా పరిగి కొడంగల్ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుపేద గిరిజనులు వలస వచ్చి హైదరాబాదులో పొట్ట పోసుకుం టున్నారు.ఈ ప్రాంతంలో 74 కుటుంబాలు జీవిస్తున్నాయి వీరంతా ఇంటి నిర్మాణ పనుల్లో కూలిపనిగా మేస్త్రుల కింద పనిచేసుకుంటూ ఆటో నడుపుకుంటూ లారీల మీద క్లీనర్ గా పనిచేస్తూ జీవిస్తున్నటువంటి లంబాడి గిరిజనులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి ఇందిరమ్మ ఇండ్ల స్కీం కింద ఇల్లు మంజూరు చేసిన తర్వాతనే వారి గుడిసెలను తొలగించాలని వారు కోరారు ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో గిరిజనులకు న్యాయం జరుగుతుందని భావించినటువంటి వారికి న్యాయం జరగకపోతే రాబోయే కాలంలో పోరాటం చేయాల్సిన అవసరం వస్తుందని వారు అన్నారు తక్షణమే స్థానిక ఆర్డిఓ ఎమ్మార్వోలు సర్వే చేసి వారికి ముందుగా ఇల్లు ఇచ్చిన తర్వాతనే గుడిసెలు తొలగించాలని వారు అన్నారు ఇప్పటికి కరెంటు స్తంభాలు నాటుతున్న అనే పేరుతో కొన్ని గుడిసెలు తొలగించడం జరిగింది.ఇది మంచి పద్ధతి కాదని వారు అన్నారు హైదరాబాద్ నడిబొడ్డులోనే పేద గిరిజనులకు అన్యాయం జరగకుండా చూడాలని వారు హెచ్చరించారు .అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగి తిరిగి కాళ్ళు చెప్పులు అరిగేలా తిరిగామని ఓపిక నశించిపోయిందని వారు అన్నారు. రుక్మిణి బాయి కమలాబాయి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదుకోవాలని కోరారు.



# అరుణోదయ 50 వసంతాల సభలను జయప్రదం చేయండి

- అరుణోదయ జాతీయ అధ్యక్షులు విమలక్క
- అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాటం చేస్తుంది అరుణోదయ
- దరువు అంజన్న

**బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సమ సమాజ స్థాపన కోసం గత యాభై సంవత్సరాల నుండి అరుణోదయ ఎనలేని పోరాటం చేస్తుందని, ప్రాచ్యాతికరణను, కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ అనుదినం ఆటపాటల ద్వారా జనాన్ని మేల్కొల్పుతోందని అరుణోదయ సంస్కృతి సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క అన్నారు.ఈనెల 14, 15 తేదీలలో హైదరాబాదులో జరిగే అరుణోదయ 50 వసంతాల సభలను విజయవంతం చేయాలని కోరారు.ఓయూ జేఏసీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ పాత్ర ఎంతో గొప్పదని తెలంగాణ పల్లె పల్లెలో తిరిగి ప్రతి గడపగడపను తాకి ప్రజా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపిన ఘనత అరుణోదయ దని కొనియాడారు.ఈ సందర్భంగా గాజులరామారంలో కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ మల్సూర్,రమేష్ పోతుల,ప్రజా సంఘాల నుండి శ్రావణి శ్రీనివాస్,సునీత, సూర్యనారాయణ,అర్చన, పాత్రికేయులు శ్రావణ్,బాలరాజ్, సాయిరాజ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు

## అది బొమ్మా..? కాదు మన అమ్మ..?

ప్రత్యేక తెలంగాణాను
ప్రసాదించిన కాంగ్రెస్ అధినేత్రి
శ్రీమతి సోనియా గాంధికి
“పుట్టిన రోజు కానుకగా”...
డిసెంబర్ 9 న తెలంగాణా

సచివాలయంలో ముఖ్యమంత్రి
శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా
లక్షమంది మహిళామణుల మధ్య
అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన
విగ్రహం...కాదు పోతపోసిన బొమ్మ...

అది 4 కోట్ల తెలంగాణ
ప్రజల ఆశలకు...ఆకాంక్షలకు...
అస్తిత్వానికి...ఆత్మ గౌరవానికి...
ప్రతిరూపమైన...అనురాగమయి అమ్మ...

ప్రొ.గంగాధర్ నేతృత్వంలో
ప్రముఖ శిల్పి ఎం. వి.రమణారెడ్డి...
తీర్చిదిద్దిన 17 అడుగుల ఎత్తైన
తెలంగాణ తెలుగు తల్లి విగ్రహంలో
వింతలు విశేషాలు ఎన్నో ఎన్నెన్నో...

ఆ ఎరుపు రంగు...చాకలి ఐలమ్మల
సమ్మక్క సారక్కల తిరుగుబాటుకు...
ఉద్యమాలకు...చేసిన
పోరాటాలకు...
నిరసన జ్వాలలకు...నిరాహార
దీక్షలకు...




కట్టిన...ఆ ఆకుపచ్చని చీర...
పచ్చని...పంటపొలాలకు...
పెట్టిన...ఆ బంగారు నగలు
ఆడపడుచుల అలంకరణకు...

కుడిచేతి...ఆ అభయహస్తం...
తెలంగాణ ప్రజల అభివృద్ధికి...
ఎడమ చేతిలో...ఆ కంకులు
తెలంగాన గడ్డపై పొంగే సిరులకు...

పిడంలో బిగించిన ఆ పిడికిళ్ళు...
ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకై
అసువులను బాసి అమరులైన...
యువకుల ఆత్మబలిదానాలకు...
వారి ఆశయ సిద్ధికి...సంకేతం...

బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి...
“బంగారు తెలంగాణకు” ప్రతిరూపం...
సచివాలయం సాక్షిగా మొన్న వెలసిన...
మన తెలంగాణ తెలుగుతల్లి విగ్రహం...



రచన
“కవి రత్న”
“సహస్ర కవి భూషణ్”
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్...
9011078450२0

# లైబ్రరీ హాల్లో పడుకుంటున్నారు

- గిరిజన సంఘం సర్వేలో వెల్లడి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్



**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంతోష్ నగర్ బాలికల కాలేజ్ హాస్టల్ సర్వే సందర్భంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. చదువుకుంటామని హైదరాబాదుకు జరిగిన విద్యార్థులు వస్తే అరకుర సౌకర్యాలతో అవస్థలు పడుతున్నారని వారు అన్నారు.హాస్టల్లో రూములు సరిపోక బాత్రూములు లేక డైనింగ్ హాలు కూడా లేక కనీసం పేపరు టీవీలు కూడా లేని పరిస్థితి ఈ హాస్టల్లో ఉన్నది హాస్టల్లో మెనూ పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పిల్లలు ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్ కి వలసిన విద్యార్థులకు బట్టలు పుస్తకాలు ఇవి ఏమీ వీళ్లకు అందడం లేదు మంచినీళ్లు కూడా సరిగా అందకుండా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు సొంత భవనం లేకపోవడంతో అనేక సమస్యలకు తావు ఇస్తున్నదని ఆరు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే విద్యార్థులకు లైబ్రరీ కిడ్స్ ప్రొవైడ్ చేయాలని తిండిలో నాణ్యత బాగాలేదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సర్వేలో గిరిజన కాలేజీ హాస్టల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.ఈ విషయాలను అధికారులు వెంటనే స్పందించి ఆదుకోకపోతే పోరాటానికి సన్నద్ధమవుతావని వారు అన్నారు.

## ఘనంగా రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకలకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు





**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,జన్మదిన వేడుకలు జహీరాబాద్ పట్టణంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహిఒచారు. జహీరాబాద్ పట్టణంలోని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ ముందు నాయకుల, కార్యకర్తల అభిమానుల మధ్య రాష్ట్ర యన్ గిరిధర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్‌ను కట్ చేశారు.అనంతరం అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయం వద్ద గల ( సెట్విన్ భవనం)కు నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ ర్యాలీగా వెళ్లి సెట్విన్ కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తన జన్మదిన సందర్భంగా ఆదరాభి మానాలతో తన పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకు అభిమా నులకు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్ర ˇమంలో జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు దా??సిద్ధం.ఉజ్వల్‌రెడ్డి,మరియు మాజీ మున్సిపల్ చైర్మన్, నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ యం.పి. పిలు, మాజీ సర్పంచ్ లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గణిత టాలెంట్ పోటీకి ఎంపికైన చన్గోముల్ హైస్కూల్ విద్యార్థులు




**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ పోటీకి ఎంపికైన చంగముల్ ప్రభుత్వ పాఠశాల విద్యా కుసుమాలు సారా బేగం,వి అక్షరం,వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టులో జెడ్ పి హెచ్ ఎస్ చన్గోముల్ విద్యార్థులు సారా బేగం ద్వితీయ స్థానం వి.అక్షర తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి తెలియజేశారు. రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థినిలను బుధవారం నాడు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల నుంచి గణిత టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీకి ఎంపికైన విద్యార్థినిలను సహోపాధ్యాయులు అభినందిస్తూ,తమ పాఠశాల విద్యార్థులు ఇద్దరూ రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.అలాగే గణిత ఉపాధ్యాయులు బి.హరికృష్ణ ఇద్దరు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యేవిధంగా తయారు చేసినందుకు చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో కూడా ప్రతిభ కనపర్చి బహుమతులు సాధించేలా విద్యార్థులకు తన సహకారాన్ని అందించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, ప్రశాంత్, షరీఫ్,కృష్ణయ్య, రాజు ,కిషోర్,వెంకట్,లక్ష్మయ్య, మునావర్,శ్రీలత, మౌనిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోహన్ బాబుకు వెంటనే అరెస్టు చేయాలి




- నిజామాబాద్ జిల్లా జర్నలిస్టుల డిమాండ్

**నిజామాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జర్నలిస్ట్ లపై దాడి చేసిన మోహన్ బాబుకు వెంటనే అరెస్టు చేయాలని నిజామాబాద్ జిల్లా జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ..మంచు మోహన్ బాబు ఆయన కుటుంబ సమస్యల మీద రాష్ట్రంలో జరుగుతున్న వివాదాల నేపథ్యంలో మీడియా కవరేజ్ వెళ్లిన మీడియా ప్రతినిధులపై జరిగిన దాడి నిరసిస్తూ బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఎలక్ట్రాన్,ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో నిరసన నిర్వహించడం జరిగిందన్నారు. సమాజంలో ప్రధానమైన ఫోర్త్ ఏ స్టేట్ గా పిలువడే జర్నలిస్టులు ప్రజలకు సమాచారం ఏప్పటికప్పుడు తెలియజేసేందుకు కేవలం సమాచారం నిమిత్తం వెళ్లిన వారిపై నటుడు మోహన్ బాబు దాడి చేయడం అన్నది దారుణం అన్నారు.జర్నలిస్టులు వాళ్ళు కేవలం వృత్తిపరంగా ఆయనను వివరణ కోరినందుకు ప్రయత్నించగా ఆయన మైక్తో దాడి చేయడం చాలా సిగ్గుచేటని. ఎందుకంటే ఆయన నటుడుగాను కాకుండా ప్రజాప్రతినిధిగా గతంలో పనిచేశారు.అప్పటినుంచి ఆయన ప్రవృత్తి అన్నది చాలా రోజులుగా బదులుగానే ఉన్నారన్నారు. ఇప్పుడు కూడా ఆయన సొంత పిల్లల కుటుంబ సభ్యుల విషయంలో కేవలం వివరణ అడిగిన జర్నలిస్టుపై వ్యక్తిగతంగా దాడి చేసి దూషించడం అన్నది దారుణం అన్నారు.ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.ఆయన ఒక నటుడుగానే కాకుండా ప్రజాస్వామ్యవాది గా గతంలో ప్రజాప్రతినిగా చేసిన అనుభవం ఉన్నప్పటికీ కావాలని ఆయన ఆవేశానికి లోనయ్యాడా వ్యక్తిగతంగా దాడి చేయడం అన్నది చాలా దారుణం. జర్నలిస్టులందరూ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ విషయంపై ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. వెంటనే మోహన్ బాబుని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## సుద్దుల గ్రామములో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని సుద్దుల గ్రామంలో బుధవారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం,దూడల ప్రదర్శన, పాల పోటీ నిర్వహించారు.ఈ ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ హనుమంత ˘,గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత,గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోపు సాయిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ శిబిరములో పశుగణబ్ది సంస్థ,పశు సంవర్ధక శాఖ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భకోష వ్యాధుల పశువులకు 26 కృత్రిమ గర్భధారణ 2 సాధారణ చికిత్స నాలుగు నట్టల నివారిణి 24 మొత్తం 52 పశువులకు ఉచితంగా మందులను ఇచ్చారు.ఈ యొక్క శిబిరంలో పశు ఘన అభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ మజీద్ హైమాద్ మాట్లాడుతూ..ఈ ఉచిత గర్భకోష చికిత్స శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.లింగనిర్ధారిత, కర్భాధారణ సెక్స్ సాటర్డే సిమెను అనగా మగాకనాలు వేరు ఆడకనలు వేరువేరు చేసే టెక్నాలజీతో ఇంజక్షన్ రూపంగా ఆడ దూడ పుట్టే ఇంజక్షన్లు సప్లై చేయడం జరుగుతుందని.ఈ యొక్క పథకం కూడా రైతులు సద్వినియో గం చేసుకోవాలని తెలిపారు.ఇంతకుముందు దున్నదాటిచ్చిన ఇంజక్షన్ చేసినా అది ఆడదో మొగదో పుట్టే అవకాశం ఉండేది ఇప్పుడు అలా కాకుండా నూటికి 90% అది ఆడదూడనే పుట్టే టట్టు ఈ యొక్క కార్యక్రమం చేపట్టినట్టు రైతులకు ఆయన సూచనలు ఇచ్చారు.ఈ యొక్క శిబిరంలో కోటగిరి మండల పశువైద్యాధికారి సిహెచ్.సురేష్ కుమార్ అలాగే రుద్రూర్ మండల పశు వైద్యాధికారి సంతోష్ 50 పశువులకు రకరకాల గర్భకోశ వ్యాధులను పరీక్షించి వాటికి మందులను అలాగే దూడల ప్రదర్శనలో దూడలకి నట్టల మందు ఇస్తూ వాటికి బలమైన టానిక్ మందులు ఇచ్చారు.అలాగే పాల పోటీ గేదెలకు కూడా బహుమతులు అందజేశారు.ఈ యొక్క శిబిరంలో వి.ఎల్.ఓ మంజుల,సుధీర్ గౌడ్,గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి,గోపాల మిత్రులు రాము,నాగేష్,రియాజ్, సాయిలు,మైత్రి రాజేష్,రామా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గిరిజనబాలికల కాలేజ్ హాస్టల్

- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎం.ధర్మ నాయక్
- సర్వేలో వెళ్లడైన అనేక అంశాలు
- విద్యార్థినులకు కనీస సౌకర్యాలు లేదు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్ ప్రెస్:** కాలేజీ గిరిజన బాలికల హాస్టల్ చంపాపేటలో అనేక సమస్యలతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉన్నదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్,జిల్లా కార్యదర్శి ఎం.బాలు నాయక్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థులు రూములు సరిపోక అనేక రకాలుగా అవస్థలు పడుతున్నారు.అద్దె భవనం అయినందున కాలం ఎల్లదిస్తున్నారు. మంచి నీళ్లలేక ఇబ్బందికి గురి అవుతున్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్లో అంటే వాళ్లకు పాఠ్యపుస్తకాలు. నోట్ బుక్స్ తో పాటు హాస్టల్లోబెడ్స్, ప్లేటు,గ్లాసు బకెట్స్,పెట్టెలు రెండు జతల బట్టలు అన్ని ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. కానీ ఇంటి దగ్గర తెచ్చుకున్నటువంటి చినిగిన బట్టలతో కాలం వెళ్ళదిస్తున్నారు. వయసు వచ్చిన అమ్మాయిలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. వీరికి ప్రభుత్వం అందించాల్సిన సౌకర్యాలు అందించకపోవడంతో కేవలం కాలేజ్ హాస్టల్ పేరు చెప్పి వాళ్లకు రావలసినటువంటి సౌకర్యాలను అధికారులు నిలిపివేస్తున్నారు. ఒకే హాస్టల్లో 130 మంది దాకా ఉన్న 30 మందికి ఒక బాత్రూమ్ చొప్పున ఉన్నదని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు.అనేక రోగాల బారిన పడుతున్నారు డాక్టర్లు,నర్సులు రావట్లేదు.ఆ పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పి ఇప్పటివరకు నర్సులు కూడా లేని పరిస్థితి ఉన్నది.మెనూ అంతంత మాత్రంగానే పాటిస్తున్నారు.అన్నం తినేటప్పుడు ట్రైనింగ్ హాల్ కూడా లేదు.నిలబడి తమ రూములో బెడ్ మీద తినాల్సి వస్తున్నది.స్టడీ చైర్,టేబుల్స్ లేదు అవర్స్ సందర్భంగా కనీసం కూర్చోవడానికి స్టడీ చేర్స్,ఎప్పుడో ఇచ్చిన ఒకే బెడ్ మీద ఇద్దరు లేక ముగ్గురు పడుకుంటున్నారు.చాలకపోతే కిందనే పడుకొని కాలం వెళుతున్నారు. కనుక తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ హాస్టళ్లకు వచ్చే నిధులు సక్రమంగా విడుదల చేసి కాలేజ్ హాస్టల్ లను నిర్లక్ష్యం చేయకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించకపోతే రాబోయే కాలంలో పోరాటం ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. సరిత కొంతమంది లీడర్స్ పాల్గొన్నారు.

